# యెహెజ్కేలు 48వ అధ్యాయము

గోత్రముల పేరులు ఇవి; దానీయుల కొకభాగము. అది ఉత్తరదిక్కు సరిహద్దునుండి హమాతునకు పోవు
మార్గము వరకు హెత్లోనునకుపోవు సరిహద్దువరకును హసరేనాను అను దమస్కు సరిహద్దువరకును హమాతు
సరిహద్దు మార్గమున తూర్పుగాను పడమరగాను వ్యాపించు భూమి. 2 దానుయొక్క సరిహద్దునానుకొని తూర్పు
పడమరలుగా ఆషేరీయులకు ఒక భాగము. 3 ఆషేరీయుల సరిహద్దు నానుకొని తూర్పు పడమరలుగా నఫ్తాలీయులకు
ఒక భాగము. 4 నఫ్తాలి సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా మనష్షేయులకు ఒక భాగము. 5 మనష్షేయుల
సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా ఎఫ్రాయిమీయులకు ఒక భాగము. 6 ఎఫ్రాయిమీయుల సరిహద్దును
ఆనుకొని తూర్పు పడమరలుగా రూబేనీయులకు ఒక భాగము. 7 రూబేనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు
పడమరలుగా యూదావారికి ఒక భాగము. 8 యూదావారి సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా మీరు
ప్రతిష్ఠించు ప్రతిష్ఠిత భూమియుండును. దాని వెడల్పు ఇరువదియైదు వేల కొలకఱ్ఱలు; దాని నిడివి తూర్పు నుండి
పడమర వరకు తక్కిన భాగముల నిడివివలెనే యుండును; పరిశుద్ధ స్థలము దాని మధ్య ఉండవలెను. 9 యెహోవాకు
మీరు ప్రతిష్ఠించు ప్రదేశము ఇరువదియైదు వేల కొలకఱ్ఱల నిడివియు పదివేల కొలకఱ్ఱల వెడల్పునై
యుండవలెను. 10 ఈ ప్రతిష్ఠితభూమి యాజకులదగును. అది ఉత్తర దిక్కున ఇరువదియైదు వేల కొలకఱ్ఱల
నిడివియు పడమటి దిక్కున పదివేల కొలకఱ్ఱల వెడల్పును తూర్పు దిక్కున పదివేల కొలకఱ్ఱల నిడివియు ఉండవలెను.
యెహోవా పరిశుద్ధస్థలము దాని మధ్య ఉండును. 11 ఇది సాదోకు సంతతివారై నాకు ప్రతిష్ఠింపబడి నేను వారి
కప్పగించిన దానిని కాపాడు యాజకులదగును; ఏలయనగా ఇశ్రాయేలీయులు నన్ను విడిచిపోగా మిగిలిన లేవీయులు
విడిచిపోయినట్లె వారు నన్ను విడిచిపోలేదు. 12 ప్రతిష్ఠిత భూమి యందు లేవీయుల సరిహద్దు దగ్గర వారికొక
చోటు ఏర్పాటగును; అది అతి పరిశుద్ధముగా ఎంచబడును. 13 యాజకుల సరిహద్దును ఆనుకొని లేవీయుల
కొకచోటు నేర్పాటు చేయవలెను; అది ఇరువది యయిదు వేల కొలకఱ్ఱల నిడివియు పదివేల కొలకఱ్ఱల వెడల్పునై
యుండును. దాని నిడివియంతయు ఇరువది యయిదు వేల కొలకఱ్ఱలును వెడల్పంతయు పదివేల కొలకఱ్ఱలును
ఉండును. 14 అది యెహోవాకు ప్రతిష్ఠితమైన భూమి గనుక దానిలో ఏమాత్రపు భాగమైనను వారు అమ్మకూడదు,
బదులుగా ఇయ్యకూడదు, ఆ భూమి యొక్క ప్రథమ ఫలములను ఇతరులను అనుభవింప నియ్య కూడదు. 15
ఇరువది యయిదువేల కొలకఱ్ఱల భూమిని ఆనుకొని వెడల్పున మిగిలిన అయిదువేల కొలకఱ్ఱలుగల చోటు గ్రామ
కంతముగా ఏర్పరచబడినదై, పట్టణములోని నివేశములకును మైదానములకును అక్కరకు వచ్చును; దాని మధ్య
పట్టణము కట్టబడును. 16 దాని పరిమాణ వివరమేదనగా, ఉత్తర దిక్కున నాలుగు వేల ఐదువందల కొలకఱ్ఱలు,
దక్షిణ దిక్కున నాలుగు వేల ఐదు వందల కొలకఱ్ఱలు, తూర్పు దిక్కున నాలుగు వేల ఐదువందల కొలకఱ్ఱలు,
పడమటి దిక్కున నాలుగువేల ఐదువందల కొలకఱ్ఱలు. 17 పట్టణమునకు చేరిన ఖాళీస్థలము ఉత్తరపు తట్టున
రెండు వందల యేబది కొలకఱ్ఱలు, దక్షిణపుతట్టున రెండువందల ఏబది కొలకఱ్ఱలు, తూర్పుతట్టున రెండువందల
ఏబది కొలకఱ్ఱలు, పడమటి తట్టున రెండువందల ఏబది కొలకఱ్ఱలు ఉండవలెను. 18 ప్రతిష్ఠిత భూమిని ఆనుకొని
మిగిలిన భూమి ఫలము పట్టణములో కష్టముచేత జీవించువారికి ఆధారముగా ఉండును. అది ప్రతిష్ఠితభూమిని

యానుకొని తూర్పు తట్టున పదివేల కొలకఱ్ఱలును పడమటి తట్టున పదివేల కొలకఱ్ఱలును ఉండును. 19 ఏ
గోత్రపువారునైనను పట్టణములో కష్టముచేసి జీవించువారు దానిని సాగుబడి చేయుదురు. 20 ప్రతిష్ఠిత
భూమియంతయు ఇరువది యయిదు వేల కొలకఱ్ఱల చచ్చౌకముగా ఉండును; దానిలో నాలుగవ భాగము
పట్టణమునకు ఏర్పాటు చేయవలెను. 21 ప్రతిష్ఠితస్థానమునకును పట్టణమునకు ఏర్పాటు చేయబడిన భాగమునకును
ఇరుప్రక్కలనున్న భూమిని, అనగా తూర్పు దిశను ప్రతిష్ఠితస్థానముగా ఏర్పడిన యిరువది యయిదువేల కొలకఱ్ఱలును
పడమటి దిశను గోత్రస్థానములుగా ఏర్పడిన యిరువది యయిదు వేల కొలకఱ్ఱలును గల భూమిని యానుకొను
స్థానము అధిపతిదగును. ప్రతిష్ఠిత స్థానమును, మందిరమునకు ప్రతిష్ఠింపబడిన స్థానమును దానికి మధ్యగా
ఉండును. 22 యూదావారి సరిహద్దునకును బెన్యామీనీయుల సరిహద్దునకును మధ్యగానున్న లేవీయుల స్వాస్థ్యమును
పట్టణమునకు ఏర్పాటైన స్థానమును ఆనుకొను భూమిలో అధిపతి భూమికి లోగా ఉన్నది అధిపతి దగును. 23
తూర్పు నుండి పడమటి వరకు కొలువగా మిగిలిన గోత్రములకు భాగములు ఏర్పాటగును. బెన్యామీనీయులకు
ఒక భాగము. 24 బెన్యామీనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా షిమ్యోనీయులకు ఒక భాగము; 25
షిమ్యోనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా ఇశ్శాఖారీయులకు ఒక భాగము 26 ఇశ్శాఖారీయుల
సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా జెబూలూనీయులకు ఒక భాగము, 27 జెబూలూనీయుల సరిహద్దును
ఆనుకొని తూర్పు పడమరలుగా గాదీయులకు ఒక భాగము; 28 దక్షిణ దిక్కున తామారునుండి కాదేషులోనున్న
మెరీబా ఊటలవరకు నది వెంబడి మహాసముద్రము వరకు గాదీయులకు సరిహద్దు ఏర్పడును. 29 మీరు చీట్లువేసి
ఇశ్రాయేలీయుల గోత్రములకు విభాగింపవలసిన దేశము ఇదే. వారివారి భాగములు ఇవే. యిదే యెహోవా
యిచ్చిన ఆజ్ఞ. 30 పట్టణస్థాన వైశాల్యత ఎంతనగా, ఉత్తరమున నాలుగు వేల ఐదువందల కొలకఱ్ఱల పరిమాణము. 31
ఇశ్రాయేలీయుల గోత్రపు పేళ్లనుబట్టి పట్టణపు గుమ్మములకు పేళ్లు పెట్టవలెను. ఉత్తరపు తట్టున రూబేనుదనియు,
యూదాదనియు, లేవిదనియు మూడు గుమ్మములుండవలెను. 32 తూర్పు తట్టు నాలుగువేల ఐదువందల కొలకఱ్ఱల
పరిమాణము గలది. ఆ తట్టున యోసేపుదనియు బెన్యామీనుదనియు దానుదనియు మూడు గుమ్మములుండవలెను.
33 దక్షిణపుతట్టు నాలుగువేల ఐదువందల కొలకఱ్ఱల పరిమాణము గలది. ఆ తట్టున షిమ్యోనుదనియు
ఇశ్శాఖారుదనియు జెబూలూను దనియు మూడు గుమ్మములుండవలెను. పడమటి తట్టు నాలుగు వేల ఐదువందల
కొలకఱ్ఱల పరిమాణము గలది. 34 ఆ తట్టున గాదుదనియు ఆషేరుదనియు నఫ్తాలిదనియు మూడు గుమ్మము
లుండవలెను. 35 దాని కైవారము పదునెనిమిది వేల కొలకఱ్ఱల పరిమాణము. యెహోవా యుండు స్థలమని
నాటనుండి ఆ పట్టణమునకు పేరు.

# Ezekiel 48

1 Now these are the names of the tribes. From the north end to the coast of the way of Hethlon, as one goeth to Hamath, Hazarenan, the border of Damascus northward, to the coast of Hamath; for these are his sides east and west; a portion for Dan.

2 And by the border of Dan, from the east side unto the west side, a portion for Asher.

3And by the border of Asher, from the east side even unto the west side, a portion for Naphtali.

4And by the border of Naphtali, from the east side unto the west side, a portion for Manasseh.

5And by the border of Manasseh, from the east side unto the west side, a portion for Ephraim.

6And by the border of Ephraim, from the east side even unto the west side, a portion for Reuben.

7And by the border of Reuben, from the east side unto the west side, a portion for Judah.

8And by the border of Judah, from the east side unto the west side, shall be the offering which ye
shall offer of five and twenty thousand reeds in breadth, and in length as one of the other parts, from
the east side unto the west side: and the sanctuary shall be in the midst of it.

9The oblation that ye shall offer unto the LORD shall be of five and twenty thousand in length, and of
ten thousand in breadth.

10And for them, even for the priests, shall be this holy oblation; toward the north five and twenty
thousand in length, and toward the west ten thousand in breadth, and toward the east ten thousand in
breadth, and toward the south five and twenty thousand in length: and the sanctuary of the LORD
shall be in the midst thereof.

11It shall be for the priests that are sanctified of the sons of Zadok; which have kept my charge, which
went not astray when the children of Israel went astray, as the Levites went astray.

12And this oblation of the land that is offered shall be unto them a thing most holy by the border of
the Levites.

13And over against the border of the priests the Levites shall have five and twenty thousand in length,
and ten thousand in breadth: all the length shall be five and twenty thousand, and the breadth ten
thousand.

14And they shall not sell of it, neither exchange, nor alienate the firstfruits of the land: for it is holy
unto the LORD.

15And the five thousand, that are left in the breadth over against the five and twenty thousand, shall
be a profane place for the city, for dwelling, and for suburbs: and the city shall be in the midst thereof.

16And these shall be the measures thereof; the north side four thousand and five hundred, and the
south side four thousand and five hundred, and on the east side four thousand and five hundred, and
the west side four thousand and five hundred.

17And the suburbs of the city shall be toward the north two hundred and fifty, and toward the south
two hundred and fifty, and toward the east two hundred and fifty, and toward the west two hundred
and fifty.

18 And the residue in length over against the oblation of the holy portion shall be ten thousand eastward, and ten thousand westward: and it shall be over against the oblation of the holy portion; and the increase thereof shall be for food unto them that serve the city.

19 And they that serve the city shall serve it out of all the tribes of Israel.

20 All the oblation shall be five and twenty thousand by five and twenty thousand: ye shall offer the holy oblation foursquare, with the possession of the city.

21 And the residue shall be for the prince, on the one side and on the other of the holy oblation, and of the possession of the city, over against the five and twenty thousand of the oblation toward the east border, and westward over against the five and twenty thousand toward the west border, over against the portions for the prince: and it shall be the holy oblation; and the sanctuary of the house shall be in the midst thereof.

22 Moreover from the possession of the Levites, and from the possession of the city, being in the midst of that which is the prince's, between the border of Judah and the border of Benjamin, shall be for the prince.

23 As for the rest of the tribes, from the east side unto the west side, Benjamin shall have a portion.

24 And by the border of Benjamin, from the east side unto the west side, Simeon shall have a portion.

25 And by the border of Simeon, from the east side unto the west side, Issachar a portion.

26 And by the border of Issachar, from the east side unto the west side, Zebulun a portion.

27 And by the border of Zebulun, from the east side unto the west side, Gad a portion.

28 And by the border of Gad, at the south side southward, the border shall be even from Tamar unto the waters of strife in Kadesh, and to the river toward the great sea.

29 This is the land which ye shall divide by lot unto the tribes of Israel for inheritance, and these are their portions, saith the Lord GOD.

30 And these are the goings out of the city on the north side, four thousand and five hundred measures.

31 And the gates of the city shall be after the names of the tribes of Israel: three gates northward; one gate of Reuben, one gate of Judah, one gate of Levi.

32 And at the east side four thousand and five hundred: and three gates; and one gate of Joseph, one gate of Benjamin, one gate of Dan.

33 And at the south side four thousand and five hundred measures: and three gates; one gate of Simeon, one gate of Issachar, one gate of Zebulun.

[34] At the west side four thousand and five hundred, with their three gates; one gate of Gad, one gate of Asher, one gate of Naphtali.

[35] It was round about eighteen thousand measures: and the name of the city from that day shall be, The LORD is there.